సాక్షి
నంద్యాల
మంగళవారం । 30 । ఏప్రిల్ । 2024



కానుకల లెక్కింపు ప్రారంభం

మంత్రాలయం: శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో హుండీ గణన సోమవారం ప్రారంభమైంది. 32 రోజులకు సంబంధించి హుండీ కానుకల లెక్కింపు మొదలు పెట్టారు.



అన్నదాన పథకానికి విరాళం

శ్రీశైలంటెంపుల్: అన్నప్రసాద వితరణ పథకానికి కృష్ణా జిల్లాకు చెందిన బి.రామకృష్ణ కుటుంబ సభ్యులు రూ. లక్ష విరాళాన్ని ఆలయ ఏఈవో ఫణిధరప్రసాద్‌కు అందజేశారు.



మల్లన్నకు వెండి రథోత్సవం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి వార్లకు సోమవారం దేవస్థానం వెండి రథోత్సవం నిర్వహించింది. ముందుగా సహస్రదీపార్చన సేవ చేపట్టింది.

న్యూస్‌రీల్

హజ్ యాత్రికులకు ప్రత్యేక వైద్య శిబిరం



మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటరమణ

నంద్యాల టౌన్: జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు మే నెల 1వ తేదీ బుధవారం సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని డైక్ సెంటర్‌లో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. సోమవారం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వాక్సినేషన్ వేస్తామని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ సూచించారు. వడగాల్పుల గురించి అందరికీ అవగాహన కల్పించేలా ఆరోగ్యసిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. లెప్రసీ అధికారి డాక్టర్ శారద బాయి మాట్లాడుతూ అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్‌కు నమోదు చేసుకున్న వారికి త్వరలోనే వ్యాక్సిన్ ఇవ్వాల్సి ఉంటుందని వైద్యాధికారులకు వివరించారు. సమావేశంలో డాక్టర్ భవాని, డీఐవో ప్రసన్న లక్ష్మీ, డాక్టర్లు జగదీష్ చంద్రరెడ్డి, సునీత, శ్రీజ, ఎస్‌వో సుమతీ, నజిన్, డెమో ఆఫీసర్ రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

పది సప్లిమెంటరీ ఫీజుకు నేడు తుది గడువు

నంద్యాల(న్యూటౌన్): పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ ఏర్పాట్లు చేసినట్లు డీఈఓ సుధాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కులు తక్కువ వచ్చినట్లు అనుమానం ఉన్నవారు పునఃమూల్యాంకనం (రీ వెరిఫికేషన్) కోసం ఈ నెల 30వ తేదీ రాత్రి 11 గంటల వరకు సంబంధిత పాఠశాల హెచ్‌ఎంకు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించవచ్చన్నారు. మూడు సబ్జెక్టులలోపు రాసే అభ్యర్థులు రూ.110 చెల్లిస్తే సరిపోతుందన్నారు. మూడు సబ్జెక్టుల కంటే ఎక్కువ సబ్జెక్టులు రాసే వారు రూ.125 చెల్లించాల్సి ఉంటుందన్నారు. మే ఒకటి నుంచి 23వ తేదీ వరకు రూ.50ల అపరాధ రుసుంతో ఫీజును చెలించే వీలుందన్నారు.

ఇక హోరాహోరీ!

సార్వత్రిక సమరంలో మరో అంకం ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణ తంతు ముగియడంతో బరిలో నిలిచే అభ్యర్థులు ఎవరనే విషయం తెలిపోయింది. దీంతో అభ్యర్థులంతా ఇక ప్రచారపర్వంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ప్రచారానికి కేవలం 10 రోజులు మాత్రమే గడువుండటంతో వేగం పెంచారు. పార్టీల అధినేతల జిల్లా పర్యటనలతో వేసవి వేడి కంటే జిల్లా రాజకీయం మరింత వేడెక్కింది. మరోవైపు ప్రచార హడావుడిలోనే డబ్బు పంపిణీ కూడా పూర్తిచేసేందుకు అభ్యర్థులు ప్రణాళికలు రచించుకున్నారు. దీంతో జిల్లాలో ఏ పల్లె, ఏ వీధి చూసినా ఎన్నికల కోలాహలమే కన్పిస్తోంది.

సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు ఖరారు

- సోమవారంతో పూర్తయిన నామినేషన్ల ఉపసంహరణ
- పార్లమెంట్ బరిలో 31 మంది, అసెంబ్లీ బరిలో 127 మంది పోటీ
- అత్యధికంగా బనగానపల్లె, నంద్యాలలో అసెంబ్లీ బరిలో 28 మంది, అత్యల్పంగా డోన్ బరిలో 17 మంది
- పోటీలోని అభ్యర్థులు తేలడంతో ఇక ప్రచారపర్వంపై పూర్తిస్థాయిలో దృష్టి
- ప్రచారానికి పదిరోజులే గడువు.. దీంతో ఇంటిల్లిపాదీ ప్రచారంలోనే..
- ఎంత ఖర్చయినా వెనుకాడొద్దని తమ్ముళ్లకు చంద్రబాబు ఆదేశం



కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రోడ్‌షోకు హాజరైన జనం

నంద్యాల: సార్వత్రిక ఎన్నికల సమరానికి అభ్యర్థులు ఖరారు అయ్యారు. నామినేషన్లు దాఖలు, ఉపసంహరణ పూర్తి కావడంతో ఎన్నికల సమరం ఇక రసవత్తరం కానుంది. ప్రధాన రాజకీయ పార్టీలకు ఆ పార్టీ గుర్తులను కేటాయించగా, స్వతంత్ర అభ్యర్థులకు వారి ఆప్షన్ మేరకు గుర్తుల కేటాయింపు కూడా పూర్తయ్యింది. నంద్యాల పార్లమెంట్‌కు 36 మంది నామినేషన్లు ఆమోదం పొందగా ఐదుగురు ఉపసంహరించుకోగా 31 మంది బరిలో నిలిచారు. ఈ స్థానంలో ప్రధానంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మధ్య పోటీ ఉండనుంది. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో మొత్తం 158 నామినేషన్లు ఆమోదం పొందగా, 29 మంది ఉపసంహరించుకున్నారు. చివరకు 127 మంది బరిలో నిలిచారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 31 మంది నామినేషన్లు ఆమోదించగా, ముగ్గురు ఉపసంహరించుకున్నారు. 28 మంది పోటీలో నిలిచారు. వీరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థి ఎన్‌ఎండీ ఫరూక్‌ల మధ్య పోటీ నెలకొంది. నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 21 మంది నామినేషన్లు ఆమోదించగా ముగ్గురు ఉపసంహరించుకోగా 18 మంది బరిలో నిలిచారు. వీరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దారా సుధీర్, టీడీపీ అభ్యర్థి జయసూర్యల మధ్య పోటీ జగరనుంది. డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి 33 మంది నామినేషన్లను ఎన్నికల అధికారులు ఆమోదించగా 16 మంది ఉపసంహరించుకున్నారు. 17 మంది బరిలో నిలిచారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, టీడీపీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి మధ్య పోటీ జరగనుంది. బనగానపల్లె నియోజకవర్గంలో 33 మంది నామినేషన్లను ఆమోదించగా ఐదుగురు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో 28 మంది పోటీలో నిలిచారు. వీరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డి, టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి మధ్య పోటీ నెలకొంది. జిల్లా వ్యాప్తంగా ఆరు నియోజకవర్గాలతో పోల్చితే డోన్‌లో అత్యల్పంగా 17 మంది అభ్యర్థులు, అత్యధికంగా బనగానపల్లె, నంద్యాలలో 28 మంది బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎలాంటి పొత్తు లేకుండా ఒంటరిగా బరిలో దిగింది. టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా వస్తుండగా కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పొత్తు కట్టి బరిలో నిలిచాయి. బీఎస్పీ, సమాజ్‌వాదీ పార్టీ, లోక్‌సత్తా వంటి పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు.

నామినేషన్ల వివరాలు ఇలా

నియోజకవర్గం	నామినేషన్ల ఆమోదం	ఉపసంహరణ చేసుకున్నవారు	బరిలోని అభ్యర్థులు
నంద్యాల పార్లమెంట్	36	5	31
నందికొట్కూరు	21	3	18
ఆళ్లగడ్డ	19	1	18
డోన్	33	16	17
శ్రీశైలం	19	1	18
బనగానపల్లె	33	5	28
నంద్యాల	31	3	28
మొత్తం	192	34	158

రెండు ఈవీఎంలు తప్పనిసరి

ఒక్కో ఈవీఎం బ్యాలెట్‌లో అత్యధికంగా 16 మంది అభ్యర్థులకు చోటు ఉంటుంది. అయితే జిల్లాలోని నంద్యాల పార్లమెంట్ స్థానంతో పాటు ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 16 మంది కంటే ఎక్కువ మంది బరిలో నిలిచారు. దీంతో ప్రతి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో 2 ఈవీఎంలు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ మేరకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేసేందుకు రంగంలోకి దిగారు.

ఎదురుగాలి వీస్తోందనే ఆందోళనలో చంద్రబాబు



ఆదివారం మంత్రాలయం, కోడుమూరు, సోమవారం డోన్, నందికొట్కూరు నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటించారు. టీడీపీ ముఖ్యనేతలతో ఎన్నికలపై చర్చించారు. జగన్ సభలతో పోలిస్తే టీడీపీ సభలకు జన స్పందన అంతగా లేదని అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలన్నీ పార్టీకి ప్రతికూల పరిస్థితులను స్పష్టం చేస్తున్నాయని, ఇప్పుడున్న పరిస్థితుల్లో డబ్బు వెదజల్లడం మినహా మరో ఆయుధం మనవద్ద లేదని చెప్పినట్లు సమాచారం. గత 20 ఏళ్లలో ఉమ్మడి జిల్లాలో కేవలం నాలుగు అసెంబ్లీలు మాత్రమే టీడీపీ గెలిచిందని, 2019లో ఉనికి లేకుండా పోయిందని.. ఈ దఫా కూడా 3 స్థానాల్లో మాత్రమే టీడీపీ వైఎస్సార్‌సీపీకి పోటీ ఇస్తోందని సర్వేల ద్వారా తనకు తెలిసిందని చంద్రబాబు చెప్పినట్లు తెలుస్తోంది. ఇందులో కూడా గెలిచే పరిస్థితులు స్వల్పమని, మళ్లీ ఫ్యాన్ గాలికి కర్నూలు, నంద్యాల జిల్లాలో 2019 ఫలితాలే పునరావృతమయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.



ఉలిందకొండలో ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

ప్రచార పర్వంపై దృష్టి

నామినేషన్ల ఘట్టం ముగియడంతో ఇక ప్రచారపర్వంపై అంతా దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ మే 13 కావడంతో పది రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో అన్ని ప్రాంతాలు చుట్టొచ్చేలా ప్రణాళికలు రచించుకున్నారు. అభ్యర్థులే కాకుండా వారి బంధువులు కూడా ప్రచార బాధ్యతలు తీసుకున్నారు. నంద్యాలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి శిల్పా నాగినిరెడ్డి, తండ్రి శిల్పా మోహన్‌రెడ్డి, సోదరి శిల్పా రెడ్డి, తల్లి రమాదేవి ప్రచారం చేస్తున్నారు. ఆళ్లగడ్డలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి విజయం కోసం సతీమణి సారిక, తండ్రి గంగుల ప్రభాకర్‌రెడ్డి, సోదరి గంగుల అవంతిక, కుటుంబీకులు మనోహర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, సిద్ధార్థరెడ్డి ప్రచారంలో పాల్గొంటున్నారు. శ్రీశైలం, బనగానపల్లె, నందికొట్కూరు అన్ని స్థానాల్లో అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులను రప్పించారు. దూరప్రాంతాల్లో ఉంటూ విద్యాభ్యాసం చేస్తున్న వారు, వివాహమై ఇతర ప్రాంతాల్లో ఉండేవారు అంతా ఎన్నికలు ముగిసే వరకూ ఆయా నియోజకవర్గాల్లో తిష్టవేసి ప్రచారం సాగిస్తున్నారు.

డోన్‌ను అభివృద్ధికి కేరాఫ్‌లా మార్చాం

- ఎన్నికల ప్రచారంలో ఆర్థికశాఖ మంత్రి





చంద్రపల్లిలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి బుగ్గన, సభకు హాజరైన ప్రజలు

ప్యాపిలి: డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌లా మార్చామని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నల్ల మేకలపల్లి, జక్కసానికుంట్ల, గుడిపాడు, చంద్రపల్లి, హెచ్‌ఆర్ పల్లి గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి అంటే డోన్..డోన్ అంటే అభివృద్ధి అనేలా తీర్చిదిద్దామని మంత్రి తెలిపారు. టీడీపీ తరఫున ఎక్కడెక్కడి నుంచో ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశించి చివరకు డోన్‌తో సరిపెట్టుకున్న కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి చేస్తున్న విమర్శలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని మంత్రి తెలిపారు. డోన్‌లో 'అభివృద్ధి ఎక్కడ.. ఆర్థిక మంత్రి ఎక్కడ' అని అమాయకంగా ప్రశ్నిస్తూ ప్రజల ముందు కోట్ల నవ్వుల పాలవుతున్నాడని మంత్రి అన్నారు. 15 ఏళ్ల క్రితం నియోజకవర్గాన్ని వదిలి వెళ్లిన కోట్ల ఇప్పుడు వచ్చి కనుమరుగైన ఫ్యాక్షన్ సంస్కృతిని ప్రజలకు మళ్లీ పరిచయం చేస్తున్నాడని మంత్రి విమర్శించారు. అన్ని వర్గాలకు మంచి జరిగి ఉంటేనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని మంత్రి కోరా రు. చంద్రబాబు నాయుడు చెప్పే బూటకపు హామీలకు కాలం చెల్లిందన్నారు. చంద్రపల్లి గ్రామానికి చెందిన ఓ పెద్ద మనిషి (టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావును ఉద్దేశించి) గత తెలుగుదేశం పార్టీ హయాంలో నిస్సిగ్గుగా మరుగుదొడ్ల బిల్లులు స్వాహ చేసి కోట్లు గడించాడని మంత్రి విమర్శించారు. ఇటీవల ప్యాపిలి టీడీపీ కార్యాలయంలో జరిగిన దాడిలో ఆయన ఎందుకు పారిపోయాడో చెప్పాలన్నారు. బెదిరింపులకు గురి చేసే వ్యక్తి పారిపోయి చివరకు రాత్రి లద్దగిరిలో తల దాచుకున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, సర్పంచులు సరోజమ్మ, సంధ్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇదేందయ్యా.. భార్గవా?

సాక్షి, నంద్యాల: నంద్యాల పార్లమెంట్ స్థానానికి ఓ వ్యక్తి స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ వేయడం, ఉపసంహరించుకోవడం ఇప్పుడు జిల్లాలో చర్చగా మారింది. ఆయన ఎవరో కాదు ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ భర్త మద్దూరు భార్గవ రామ్ నాయుడు. టీడీపీ నుంచి నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరి పోటీ చేస్తున్నారు. అయితే నామినేషన్లలో చివరి రోజు ఈనెల 25వ తేదీ భార్గవ రామ్ చడీచప్పుడు కాకుండా నంద్యాల ఎంపీగా నామినేషన్ వేశారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నట్లు తాను సమర్పించిన నామినేషన్ల పత్రాల్లో పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న శబరి.. అఖిలప్రియ వ్యవహారశైలిపై పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఖర్చు భరిస్తామని హామీ ఇస్తేనే భార్గవరామ్ నామినేషన్ విత్ డ్రా చేసుకుంటారని.. లేని పక్షంలో ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటామని అఖిల ప్రియ చెప్పినట్లు ప్రచారం సాగింది. అయితే నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగుస్తుండడంతో టీడీపీలో హైడ్రామా నడిచింది. భార్గవరామ్ తన నామినేషన్ విత్‌డ్రా చేసుకోకుంటే పార్టీ పరంగా తీవ్ర చర్యలు తీసుకుంటామని అధిష్టానం నుంచి గట్టి హెచ్చరికలు చేయడంతో భార్గవ్ నామినేషన్ విత్ డ్రా చేసుకున్నట్లు తెలిసింది. 'సార్.. ఏం ఆశించి నామినేషన్ వేశారో' అన్న చర్చ ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సాగుతోంది. ఈ తంతంగంపై బైరెడ్డి శబరి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

రూ. 175 కోట్లతో గోరుకల్లు నుంచి నంద్యాలకు నీరు

- రూ. 100 కోట్లతో కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం
- నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి



మాట్లాడుతున్న శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

బొమ్మలసత్రం: సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీనే అధికారంలోకి వస్తుందని, ఆ వెంటనే అమృత్ పథకం ద్వారా రూ. 175 కోట్లతో గోరుకల్లు నుంచి నంద్యాలకు నీటిని సరఫరా చేస్తామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. అలాగే నెలలోపు నంద్యాల కలెక్టరేట్ కాంప్లెక్స్‌ను రూ. 100 కోట్లతో ప్రారంభించబోతున్నామన్నారు. రూ. 11 కోట్లతో కొత్త ఐటీఐ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, కానీ వైఎస్సార్‌సీపీ పాలనలో గడపగడపకు తిరిగే సమయంలో మేనిఫెస్టోను ప్రజలకు చూపించే ధైర్యం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో మేనిఫెస్టో అంటే ప్రజలను నమ్మించి మోసం చేసే అపద్ధాల రంగుల పుస్తమని, ప్రస్తుతం తమ మేనిఫెస్టో పవిత్రమైన గ్రంథాలకు ఏమాత్రం తీసిపోని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. అటువంటి మేనిఫెస్టోతో 2024 ప్రభుత్వం ఏర్పడగానే జిల్లా కేంద్రాలకు రూ. 2 వేల కోట్ల పెట్టుబడులతో మోడల్ సిటీలుగా రూపుదిద్దుకోబోతున్నాయనే అంశం సంతోషం కలిగిస్తుందన్నారు. అమ్మ ఒడి పథకం ద్వారా పిల్లలు పాఠశాలలకు వెళ్లే సంఖ్య పెరగడంతో రూ. 15 వేలు ఇచ్చే అమ్మఒడి పథకాన్ని రూ. 17 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవటం హర్షణీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు వైఎస్సాఆర్ చేయూత ద్వారా ఐదేళ్లలో ఒక్కొక్కరికి రూ. 75 వేలు అందించే విధానాన్ని కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌లో భాగంగా మిలెట్స్ యూనిట్‌ను నంద్యాల నియోజకవర్గంలో ప్రారంభించబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సమావేశంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, జాకీర్‌హుసేన్, మాజీ కౌన్సిలర్ అమృతరాజ్, ప్రదీప్, మజ్జీద్, విశ్వనాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ మెట్లు ఎక్కాల్సిందే!

- పింఛన్‌దారులకు పచ్చబ్యాచ్ తెచ్చిన కష్టాలు
- లబ్ధిదారుల ఖాతాల్లో పింఛన్ సొమ్ము
- చాలా మందికి బ్యాంకు ఖాతాలు లేవు
- 5వ తేదీ వరకు పంపిణీ కార్యక్రమం

నంద్యాల(న్యూటౌన్): టీడీపీ నేతల కుట్రలు, కుతంత్రాల కారణంగా పింఛన్‌దారుల కష్టాలు తొలగిపోలేదు. దాదాపు ఐదేళ్లుగా వార్డు, గ్రామ వలంటీర్ల ద్వారా ఇంటింటికి చేరుతున్న పింఛన్‌ను అడ్డుకున్నది టీడీపీ వారేనన్న విషయం అందరికీ తెలిసిందే. వలంటీర్లతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే అక్కసుతో చంద్రబాబు శిష్యుడు నిమ్మగడ్డ రమేష్‌కుమార్ కోర్టులను, ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించారు. పింఛన్ల పంపిణీతో సహా సంక్షేమ పథకాల అమలులో వలంటీర్లను వినియోగించరాదని, వారిని పూర్తిగా ప్రక్కన పెట్టాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. దీంతో పింఛన్‌దారులకు మొదటిసారిగా ఏప్రిల్ నెలలో కష్టాలు మొదలయ్యాయి. ఎర్రటి ఎండలో ముదిమి వయస్సులో పింఛన్ కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. 45–46 డిగ్రీల ఎండల్లో సచివాయాలకు వెళ్లాల్సి రావడం వల్ల వడదెబ్బ, ఇతర కారణాలతో 35 మంది మరణించారు. టీడీపీ నేతల కుట్రల ఫలితంగా మేనెలలో కూడా పింఛన్‌ల పంపిణీలో ఇబ్బందులు ఎదుర్కోక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే మే నెల పింఛన్ల పంపిణీలో మార్పులు చేశారు.

నగదు బదిలీ సాధ్యమేనా?

పింఛన్ల పంపిణీలో మే నెల డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానాన్ని అమలు చేస్తున్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా పింఛన్ మొత్తం బదిలీ చేయనున్నారు. దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంగా ఉన్న వారు, మంచం పట్టి వీల్‌చైర్‌కు పరిమితమైన వారు, సైనిక్ సంక్షేమ పింఛన్లు పొందుతున్న వారికి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటిదగ్గరే పింఛన్లు పంపిణీ చేస్తారు. మిగిలిన కేటగిరీ పింఛన్‌దారులకు డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేస్తారు. డీబీటీ పరిధిలోకి రాని వారికి మాత్రం 3వ తేదీ నుంచి నగదు రూపంలో ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేస్తారు. చాలా మంది పింఛన్‌దారులకు బ్యాంకు ఖాతాలు లేవు. డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ ఎంతవరకు విజయవంతం అవుతుందనే ప్రశ్న తలెత్తుతోంది. ఒకటో తేదీనే పింఛన్ సొమ్ము చేతితో పడితే ఆ ఆనందమే వేరు. డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాలకు జమ చేస్తే నగదు కోసం మళ్లీ బ్యాంకులకు వెళ్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, ఇతర పింఛన్‌దారులకు టీడీపీ నేతల కుట్రలతో కష్టాలు మొదలయ్యాయనేది బహిరంగ రహస్యమే. తమకు కష్టాలను తెచ్చి పెట్టిన వారికి ఓటుద్వారా బుద్ధి చెబుతామని అవ్వాతాతలు స్పష్టం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 2,22,402 మంది పింఛనుదారులకు రూ.66.84 కోట్ల సొమ్మును పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మొదటి పద్ధతిలో లబ్ధిదారుల ఆధార్ కార్డుతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్ ఖాతాకు మే 1వ తేదీ పింఛన్ సొమ్ము జమ అవుతుందన్నారు.. ఈ మేరకు బ్యాంకు ఖాతాకు అనుసంధానమైన మొబైల్ నెంబరుకు మెసేజ్ వస్తుందన్నారు. ఒక వేళ బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం కాని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే అటు వంటి వారికి కూడా ఇంటి వద్ద సచివాలయ సిబ్బంది పింఛన్లు ఇస్తారన్నారు.



బ్యాంక్ అకౌంట్ ద్వారా పెన్షన్ పంపిణీ

- జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

నంద్యాల: ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు నేరుగా బ్యాంక్ అకౌంట్ ద్వారా సంబంధిత పెన్షన్ మొత్తం జమవుతుందని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్న పెన్షన్ లబ్ధిదారులకు డోర్ టు డోర్ పంపిణీ కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులు, దీర్ఘకాలిక వ్యాధితో మంచానికే పరిమితమైన వారు, అస్వస్థతతో ఉన్నవారు, నడవలేక వీల్ చైర్స్‌లో ఉన్నవారు, సైనిక సంక్షేమ పెన్షన్ పొందుతున్న వృద్ధ మహిళలకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు. అలాగే ప్రతి పెన్షన్ దారునికి వారి బ్యాక్ అకౌంటుకే నగదు జమ చేయబడుతుందన్నారు. పెన్షన్ దారుల వివరాలు ముందుగానే సచివాలయం అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా సచివాలయానికి రావాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. డోర్ డెలివరీ ద్వారా 51,187 పింఛన్‌దారులకు రూ.14.72 కోట్లు, అలాగే డీబీటీ ద్వారా 1,71,215 మందికి రూ.51.36 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

కేఈ కుటుంబీకుల ఊసెత్తని చంద్రబాబు

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కేఈ వర్గీయులు
- బ్యానర్ల ప్రదర్శనలో కూడా ధర్మవరం సుబ్బారెడ్డిదే ఆధిపత్యం
- చంద్రబాబు వేదికపై కన్పించని జనసేన, బీజేపీ నాయకులు
- మద్యం మత్తులోతూలిన తమ్ముళ్లు
- కూలీ డబ్బుల కోసం టీడీపీ నాయకుల ఇళ్ల వద్ద పడిగాపులు కాసిన మహిళలు



వేదికపై శబరి, బాబు, సుబ్బారెడ్డి ఉన్న జెండాను ప్రదర్శిస్తున్న అనుచరులు

డోన్: మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి సోదరుల ప్రస్తావన లేకుండనే డోన్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల ప్రచారం కొనసాగడంతో కేఈ వర్గీయుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పార్టీకి డోన్ కంచుకోటగా నిలిపిన తమ నాయకుల పేర్లను ఒక్కసారిగా కూడా చంద్రబాబు గుర్తు చేయక పోవడం తమను ఎంతగానో బాధించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేఈ కుటుంబీకుల సూచన మేరకు పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిషలు కృషి చేస్తున్న తమ కష్టానికి ప్రతి ఫలం ఇదేనా అని కేఈ వర్గీయులు చంద్రబాబు తీరును ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి కార్యక్రమం మొదలు పెట్టినప్పటి నుంచి సభికులకు అభివాదం చేస్తూ అన్ని తానై నిలిచారు. చివరకు చంద్రబాబు కూడా కోట్ల గెలుపు సుబ్బారెడ్డి గెలుపు అని అనడంతో ఇన్నాళ్లు పార్టీ అభివృద్ధి కోసం తాము పడిన శ్రమను చంద్రబాబు గుర్తించుకోక పోవడం ఏమిటని కేఈ వర్గీలు ఆవేదన వ్యక్తం చేశారు.

మనిషికి రూ. 200 కూలి

చంద్రబాబు సభకు జన స్పందన లేకపోవడంతో అప్పటికప్పడు స్థానిక నా యకు లు పట్టణంలోని వార్డుల నుంచి ఒక్కొక్కరికి రూ. 200 కూలి చొప్పున చెప్పి మహిళలను తరలించారు. ఆయా వార్డు నాయకులకు డబ్బులు ముట్టజెప్పారు. అయితే సభ ముగిసి రెండు, మూడు గంటలైనా డబ్బులు చెల్లించకపోవడంతో ఆయా వార్డు నాయకుల ఇళ్ల వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో గుమి కూడారు. కొన్ని చోట్ల కూలి డబ్బుల కోసం వాదులాటకు దిగడం కనిపించింది. జనాన్ని రప్పించేందుకు టీడీపీ నాయకులు పెద్ద మొత్తంలో కర్ణాటక అక్రమ మద్యాన్ని పంపిణీ చేశారు.



గిరగిరా తిరగాలి ఫ్యాను: ఆదోని పట్టణం వడ్డేగేరిలో ప్రజలతో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు మనోజ్‌కుమార్‌రెడ్డి



అభివృద్ధే మా అజెండా: బేతంచెర్ల పట్టణంలో ఓటర్లతో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి



మేని'ఫెస్టివల్': బనగానపల్లె మండలం నందవరంలో మేనిఫెస్టో ప్రతులను చూపుతూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి జయమ్మ



ఆదరించండి: పెండేకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కుటుంబ సభ్యులు మధుసూదనరెడ్డి, రమ్య, సంధ్య



సామాన్యుడి జెండా: మహానంది మండలం మసీదుపురంలో ప్రజల చేతుల్లో వైఎస్సార్‌సీపీ జెండాలు



చేరికల వెల్లువ: బండిఆత్మకూరులో పార్టీలో చేరినవారితో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తనయుడు కార్తీక్‌రెడ్డి



దీవించండి: ఎమ్మిగనూరు పట్టణం 27వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితి



ఇంటి వద్దకే పాలన తీసుకొచ్చాం: ఆస్పరి మండలం బిణిగేరిలో ప్రచారం నిర్వహిస్తున్న ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి తనయుడు చంద్రశేఖర్

సకుటుంబ సమేతంగా..

ఎన్నికల ప్రచారంలో అధికార పార్టీ దూసుకుపోతోంది. ఎమ్మెల్యే అభ్యర్థుల తరపున కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. ప్రచారంలో ప్రజల నుంచి విశేషస్పందన వస్తోంది. కొన్ని ప్రాంతాల్లో యువకులు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. అధికార పార్టీకి మద్దతు ప్రకటిస్తూ వీధివీధినా తిరుగుతున్నారు. పల్లెల్లో, పట్టణాల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీ జెండాలను చేతపట్టుకుని తమ మనోగతాన్ని రెపరెపలాడిస్తున్నారు. –సాక్షినెట్‌వర్క్



అవ్వా ఆశీర్వదించాలి: శిరివెళ్ల మండలం గోవిందపల్లెలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న గంగుల ప్రభాకర్ రెడ్డి అల్లుడు సిద్ధార్థరెడ్డి



మంచిని గెలిపించండి: కర్నూలు మండలం బి. తాండ్రపాడులో ప్రచారం చేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ సతీమణి స్టెల్లా సతీష్



మహిళల అభ్యున్నతే లక్ష్యం: నంద్యాల పట్టణం 23వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి సతీమణి నాగిని రవిసింగారెడ్డి



సంక్షేమానికి ఓటెత్తండి: కౌతాళం మండలం బదినేహాల్ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కుమార్తె ప్రియాంక రెడ్డి



యువోత్సాహం: పాణ్యంలో యువకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తనయుడు శివనరసింహారెడ్డి

'మణప్పరం'కు మొట్టికాయ

- బాధితుడికి రూ.లక్ష ఇవ్వాలి
- వినియోగదారుల కమిషన్ తీర్పు

కర్నూలు (లీగల్) : మణప్పురం ఫైనాన్స్ సంస్థకు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ మొట్టికాయ వేసింది. బంగారు నగలను కుదువపెట్టి రుణం తీసుకున్న వారికి సమాచారం ఇవ్వకుండా నగలను వేలం వేయడాన్ని తప్పుబట్టింది. ఫిర్యాదుదారు కర్నూలు జిల్లా నివాసి అయితే అనంతపురం జిల్లాలోని దినపత్రికలో వేలం నోటీసు ప్రకటన ఇచ్చామన్న మణప్పురం వాదనను కమిషన్ తప్పుబట్టింది. నగలు వేలం వేసే ముందు సమాచారం ఇవ్వలేదని, సహజ న్యాయ సూత్రాలకు ఇది విరుద్ధమని తేల్చి చెప్పింది. ఇందుకు పరిహారంగా బాధితుడికి రూ.లక్ష చెల్లించాలని, అలాగే కోర్టు ఖర్చులకు మరో రూ.5 వేలు చెల్లించాలని కమిషన్ అధ్యక్షులు కె.కిషోర్‌కుమార్, సభ్యులు ఎస్.నారాయణరెడ్డి, నజీమా కౌసర్‌లు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే... ఎమ్మిగనూరు మండలం కందనాతి గ్రామానికి చెందిన శంఖం రాజగోపాల్‌రెడ్డి రూ.1.87 లక్షల విలువైన నాలుగున్నర తులాల బంగారాన్ని కుదువపెట్టి మణప్పురం ఫైనాన్స్‌లో 2018 జూన్‌లో రూ.85 వేలు రుణం తీసుకున్నారు. అయితే రాజగోపాల్‌రెడ్డికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మణప్పురం ఫైనాన్స్ అధికారులు బంగారాన్ని వేలం వేశారు. అయితే రుణం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని రాజగోపాల్‌రెడ్డి మణ ప్పురం అధికారులకు తెలియజేయగా... గత రెండేళ్ల క్రితమే కుదువ బంగారాన్ని వేలం వేశామని తెలిపారు. రుణం పోగా రూ.14 వేలు చెల్లిస్తున్నామ ంటూ గడువు తీరిన చెక్కును రాజగోపాల్‌రెడ్డికి పంపారు. దీంతో రాజగోపాల్‌రెడ్డి గత ఏడాది ఆగస్టు లో వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు.

ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వర్తించండి

- జిల్లా అధికార యంత్రాంగానికి ఎన్నికల పరిశీలకుల సూచన



సమీక్ష నిర్వహిస్తున్న ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు, కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి తదితరులు

నంద్యాల: వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను శాంతియుతంగా, స్వేచ్ఛగా, ఎలాంటి హింసాత్మక ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు నోడల్ అధికారులను ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్షు శంకర్ త్రివేది, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్.మణికందన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు కిరణ్ తొట్టుపురం అశోకన్, శ్రీశైలం, నందికొట్కూరు, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు టికారాం మీనాతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ సమర్థవంత పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మే నెల 6, 7 తేదీలలో మరో మారు పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చడంతో పాటు ర్యాంపులు లేని పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ మీడియాలో ప్రసారమవుతున్న కథనాలు, పత్రికలలో ప్రచురితమవుతున్న పెయిడ్ న్యూస్‌కు సంబంధించి నోటీసులు జారీ చేయడంతో పాటు ఎన్నికల కమిషన్ మా ర్గదర్శకాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు.

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలో చేపట్టిన ప్రణాళిక వివిధ బృందాలు నిర్వహిస్తున్న విధులపై సమగ్ర సమాచారాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు.
- జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 294 పర్యాయాలు వివిధ ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై 60 కేసులు నమోదు చేశామన్నారు. జి సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, 16 కమిటీల నోడల్ అధికారులు, సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పనివేళలను రీ షెడ్యూల్ చేయాలి

- కార్మికశాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు

కర్నూలు(అర్బన్): జిల్లాలో ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు అధికంగా ఉన్నందున వివిధ రంగా ల్లో పనిచేస్తున్న ఉద్యోగులు/ కార్మికుల పని వేళలను రీ షెడ్యూల్ చేయాలని కార్మిక శాఖ ఉప కమిషనర్ కే వెంకటేశ్వర్లు కోరారు. రోజు వారీ, భవన నిర్మాణ కార్మికులు, సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల రక్షణకు ఇటుకల బట్టీలు, దుకాణాలు,సంస్థలు, పరిశ్రమల యజమా నులకు పలు మార్గదర్శకాలు, సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. పని ప్రదేశాల్లో అవసరాల మేరకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులకు అత్యవసర ఐస్ ప్యాక్స్ అందించాలన్నారు. ఆరోగ్య శాఖ సమన్వయంతో కార్మికులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. కార్మిక శాఖ కమిషనర్ జారీ చేసిన ఈ మార్గదర్శకాలను ప్రతి ఒక్క యజమాని పాటించాలన్నారు. కార్మికులకు ఉపశమనం కల్పించే కార్యక్రమాలను విస్తృతం చేయాలన్నారు.

ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌లో ఉచిత శిక్షణ

కర్నూలు(అగ్రికల్చర్):కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత యువకులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ బి.శివప్రసాద్ తెలిపారు. 18 నుంచి 45 ఏళ్లలోపు వయస్సు చదవడం, రాయడం వచ్చిన యు వతకు మే నెల 20వ తేదీ నుంచి 30 రోజుల పాటు శిక్షణనిస్తామన్నారు. ఈ సమయంలో ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 6304491236నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

అమర జవాన్ల స్థూపం నిర్మించాలి

- మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నర్రా పేరయ్య

కర్నూలు(అర్బన్): యుద్ధంలో అమరులైన జవాన్ల జ్ఞాపకార్థం జిల్లా కేంద్రంలో స్థూపం నిర్మించాలని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నర్రా పేరయ్య కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్థూపం నిర్మాణం కోసం గత దశాబ్దకాలంగా సంబంధిత అధికారులు, రాజకీయ నేతలకు పలుమార్లు వినతి పత్రాలు అందించినా, ఎలాంటి ఫలితం కనిపించడం లేదన్నారు. జిల్లా కేంద్రంలోని అనేక సెంటర్లలో విగ్రహాలు పెడుతున్నారు కానీ, అమర వీరుల స్థూపం మాత్రం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. చిత్తూరు జిల్లాలో మాత్రం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అమర జవాన్లకు స్థూపం నిర్మించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మిలిటరీ ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలం కేటాయించారు కానీ, ఆసుపత్రి భవన నిర్మాణాలు జరగలేదన్నారు. కర్నూలు నగరంలో మాజీ సైనికులు ఆరు వేల మంది ఉన్నారని, వారిలో 70 సంవత్సరాలు దాటిన వారు చాలా మంది ఉన్నారన్నారు. వీరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. నగరంలో అనేక కార్పొరేట్ హాస్పిటల్స్ ఉన్నా, మాజీ సైనికులకు వైద్యం అందించేందుకు ఎవరు దరఖాస్తు చేసుకోవడం లేదన్నారు. గౌరీ గోపాల్ హాస్పిటల్‌కు మంజూరు వచ్చినా వారు కూడా రద్దు చేసుకున్నారన్నారు. మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

రెండు పూటలా ప్రాక్టికల్ పరీక్షలు

నంద్యాల(న్యూటౌన్): ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు మే నెల 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు రెండు పూటలా ఉదయం 9 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఇంటర్ విద్యాధికారి సునీత ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఒకేషన్ ప్రాక్టికల్ పరీక్షలు నంద్యాల ఎస్పీజీ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ, సీఎస్ఈ, ఏఅండ్‌టీ, ఎల్ఎం అండ్ డీ, ఈఈటీ కోర్సులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో బీఆర్ఎం, ఎంఅండ్‌టీ, క్రాప్ ప్రొడెక్షన్ కోర్సులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సప్లిమెంటరీ ప్రాక్టికల్స్‌కు ఫీజు చెల్లించిన విద్యార్థులందరూ ఆయా కళాశాల ప్రిన్సిపాళ్లు తెలియజేయాలన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్ఎం

నంద్యాలటౌన్: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు మంగళవారం డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి రజియా సుల్తానా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య ప్రయాణికులు 9959224885 నంబరుకు ఫోన్ చేసి సమస్యలు, సూచనలు, సలహాలు తెలియ జేయవచ్చని పేర్కొన్నారు.